## మే 4,5, 6 తేదీలలో నూతన సిఎస్ఐ చర్చి ప్రతిష్ట మహోత్సవం

ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికి అందజేసిన కమిటీ పెద్దలు



పెద్దకడబూరు ఏప్రిల్ 25 (సీమకిరణం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో మే నెల 4,5,6 తేదీలలో నూతన సిఎస్ఐ చర్చి ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన ఆలయ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డికి సంఘ కాపరి యు ముత్తు మనోహర్ బాబు సంఘ పెద్దలు ఆలయ కమిటీ పెద్దలు నిర్మాణ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అందజేసిన వెంటనే తప్పకుండా వస్తానని పెద్దలకు భరోసా ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన ఆలయ ప్రతిష్ట వేడుకలో జిల్లా నాయకులు ప్రజలు నియోజకవర్గ నాలుగు మండలాల ప్రజలు నాయకులు మండల ప్రజలు మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలు పలు రాష్ట్రాల్లో ఉన్న వలస వెళ్లిన వారు తప్పకుండా ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, సంఘ పెద్దలు, నిర్మాణ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

సహాయం అందజేసిన వ్యక్తి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి



పెద్దకడబూరు ఏప్రిల్ 25 (సీమకిరణం న్యూస్ ప్రతినిధి) : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామానికి చెందిన మంగలి గాజలింగ అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వెంటనే స్పందించి, మృతుని కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 10,000/- ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, వైఎస్ఆర్సిపి నాయకులు మృతుని కుటుంబానికి వైసిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు ఆర్. పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ బి. రామ్మోహన్ రెడ్డి, మరియు నియోజకవర్గం బూత్ కన్వీనర్ బి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక సహకారంతో ఈ ఆర్థిక సాయాన్ని నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కేపీ. యల్లప్ప, పార్టీ మండల కార్యదర్శి చెవుల లక్ష్మన్న ఆధ్వర్యంలో శనివారం మృతుని కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు, పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేద ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే వైఎస్ఆర్సిపి లక్ష్యమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమప్పదని, లింగన్న గౌడ్, మదిరి రాముడు, ముస్లిం వలి భాషా, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ హరిజన బొడ్డన్న, బీసీ సెల్ ప్రెసిడెంట్ బోయ చిన్న కడబూరి, కందనాతి మహాదేవ, గోసిలి చిన్న మహాదేవ, పోతురాజు నాగరాజు, బోయ భాస్కర్, మండల వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు కమ్మరి నరసింహ ఆచారి, తెలుగు రాజు, మండల ఇంటలెక్చువల్ వింగ్ ప్రెసిడెంట్ కమ్మరి బ్రహ్మయ్య, బుడజగ్గుల సునీల్ మరియు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీడ్స్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ధర్మవరం మన్నె సుబ్బా రెడ్డి





(డోన్ ప్రతినిధి ఏప్రిల్ 25 సీమకిరణం న్యూస్ ) : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు (పైడిపర్రు) లోని ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ యూనిట్ ఆఫీస్ నందు సీడ్స్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, హాజరయ్యారు. ఈ సమావేశంలో సీడ్స్ రైతులు మరియు సప్లయర్స్ వారి సమస్యలు తెలుపగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చిల్లా జగదీశ్వరి, ఏపి సీడ్స్ జిల్లా మెనేజర్ డి.శారద, సీడ్స్ అధికారులు, రైతులు మరియు సప్లైయర్స్ పాల్గొన్నారు.

## మా వీధిలోని త్రాగునీటి సమస్యను తీర్చండి - డి ఎల్ పి ఓ కు స్థానికుల వినతి



కోడుమూరు ఏప్రిల్ 25 సీమకిరణం న్యూస్ న్యూస్ : కోడుమూరు పట్టణంలోని మాల వీధిలోని కొన్ని నివాస సముదాయాలకు కొళాయి నీళ్లు రావడంలేదని కర్నూలు డి ఎల్ పి ఓ లక్ష్మీదేవి గారికి స్థానికులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ మా నివాస సముదాయాలు ప్రాంతంలో కొళాయిలకు నీళ్లు వదిలినప్పుడు మా కులాయిలకు కనీసం నీరు రావడంలేదని ఈ సమస్య ఎప్పటి నుంచో ఉందని, ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఈ సమస్య రోజురోజుకు తీవ్రమై త్రాగునీటి కోసం ఎంతో దూరం వెళ్లి తెచ్చుకునే పరిస్థితి నెలకొన్నదని కాబట్టి మా యొక్క నీటి సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించి మాకు నీరు అందే విధంగా చేయగలరని డి ఎల్ బి ఓ లక్ష్మీదేవి గారికి , ఈ ఓ ఆర్ డి మంజుల గారికి వినతి పత్రం అందించారు. మీ నీటి సమస్యను కచ్చితంగా తీరుస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కుమార్ ,మాధవస్వామి, వీరన్న పలువురు యువత పాల్గొన్నారు.

# లింగాలలో యువతకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

మాస్టర్ ముఖేష్ ఆధ్వర్యంలో నెలరోజుల సమ్మర్ క్యాంప్ నమోదు ప్రారంభం



నాగర్ కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 25 సీమకిరణం న్యూస్ : యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలంలో ఏ.ఆర్. స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ -- 2026ను ఘనంగా నిర్వహించనున్నట్లు అకాడమీ నిర్వాహకులు, ప్రధాన శిక్షకుడు మాస్టర్ ముకేష్ వెల్లడించారు. సమాజంలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు యువతకు స్వీయ రక్షణ నైపుణ్యాలు అవసరమని భావించి ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో బాలురు, బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తూ కరాటే, కిక్ బాక్సింగ్, కుంగ్ ఫూ, జిమ్నాస్టిక్స్ వంటి విభిన్న మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. చిన్న వయస్సులోనే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, ఏకాగ్రత పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణా విధానాలు అమలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అకాడమీ ప్రధాన శిక్షకుడు మాస్టర్ ముకేష్ (బ్లాక్ బెల్ట్ 2అం డాన్)కు దాదాపు 10 సంవత్సరాల అనుభవం ఉండటం ఈ క్యాంప్ ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి ప్రొఫెషనల్ స్థాయి వరకు శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. కేవలం శారీరక వ్యాయామాలకే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, ఆత్మనియంత్రణ వంటి జీవన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసే విధంగా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 1 నుండి మే 31 వరకు నెల రోజులపాటు నిర్వహించబడుతుంది. రోజూ ఉదయం 6:00 గంటల నుండి 7:00 గంటల వరకు మరియు సాయంత్రం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 10 సంవత్సరాల పైబడిన బాలురు, బాలికలు ఈ క్యాంప్‌లో పాల్గొనవచ్చని, పరిమిత సీట్లు మాత్రమే ఉండటంతో ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంప్ ద్వారా పిల్లల్లో ఫిట్‌నెస్‌తో పాటు స్వీయ రక్షణ నైపుణ్యాలు మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా ఎదగడానికి మంచి పునాది ఏర్పడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలకు ప్రాధాన్యత పెంచి, యువతను ఆరోగ్యవంతమైన దిశగా నడిపించడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. మరిన్ని వివరాలు మరియు నమోదు కోసం 7780301534 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# రాష్ట్రంలో సింగపూర్ మోడల్‌తో స్మార్ట్ సిటీల దిశగా అడుగులు



మంత్రి అనగాని సత్యప్రసాద్.




రేపల్లె, ఏప్రిల్ 25, సీమకిరణం న్యూస్ : రాష్ట్రంలో సింగపూర్ మోడల్ తో స్మార్ట్ సిటీల దిశగా అడుగులు పడనున్నాయని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా 5వ రోజు పట్టణ ప్రణాళిక, సుస్థిర అభివృద్ధిపై విస్తృతంగా అధ్యయనం చేసినట్లు మంత్రి అనగాని ఆన్లైన్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సింగపూర్‌లోని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ మారో ఆర్కిటెక్ట్స్ ను సందర్శించి, సంస్థ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అత్యాధునిక నగర నిర్మాణ నమూనాలు, స్మార్ట్ సిటీల అభివృద్ధి, భవిష్యత్ నగర అవసరాలపై సవివరంగా చర్చించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా ఏఐ డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా స్మార్ట్ సిటీల ప్రణాళికలు రూపొందించే మారో ఇంటెలిజెన్స్ (ఎం ఐ) విధానాలను పరిశీలించినట్లు చెప్పారు. సింగపూర్ అనుసరిస్తున్న "సినారియో ప్లానింగ్" విధానం ద్వారా భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనా వేసి నగర ప్రణాళికను రూపొందించడం, "అర్బన్ డిప్లొమసీ" ద్వారా ప్రపంచ నగరాలతో భాగస్వామ్యం ఏర్పరచుకుని ఆర్థిక, సామాజిక, పర్యావరణ రంగాల్లో అభివృద్ధి సాధించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "సింగపూర్ మాదిరి ప్రణాళికా విధానాలు అమరావతి నగర నిర్మాణంలో మరియు రాష్ట్రంలోని స్మార్ట్ సిటీల అభివృద్ధిలో అమలు చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు" అని అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన ద్వారా సేకరించిన అనుభవం రాష్ట్ర పట్టణాభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి








అమడగూరు, ఏప్రిల్ 25,( సీమకిరణం న్యూస్ ) : మండలంలోని కస్సముద్రం గ్రామ పరిధిలోని పిచ్చిలి కొండ సమీపంలోని కదిరప్ప చీనీతోటలో అనుమానస్పద స్థితిలో కస్సముద్రం గ్రామానికి చెందిన మతంగి శ్రీనివాసులు 43 అనే వ్యక్తి మృతి చెందినాడు. ఎస్సై గోపాల్ కృష్ణ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు శ్రీనివాసులు బెంగుళూరు కి వలస వెళ్లి అక్కడే మున్సిపాలిటీలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోసించుకుంటున్నాడన్నారు. ఆదివారం స్వగ్రామంలో వాళ్ళు ఉంటున్న ఇల్లును రిపేరి చేయించుకోవడం కోసం వచ్చారన్నారు. గురువారం రాత్రి 12 గంటల వరకు ఇంట్లోనే ఉన్నాడని తర్వాత కనపడలేదని భార్య తెలిపింది. శనివారం ఉదయం కదిరప్ప వ్యవసాయ పొలంలోకి వెళ్లగా అక్కడ శవం కనిపించడంతో రైతు చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించారు. మృతుని శరీరం పై బట్టలు లేకుండా విగత జీవిగా ఉండటంతో గ్రామస్తులకు పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మృతుని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఇతను అధిక మోతాదులో మద్యం సేవించడం వల్ల మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ విషయమై మృతుని భార్య మతంగి అరుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరణానికి గల ఖచ్చితమైన కారణం వైద్య పరీక్షల నివేదిక అనంతరం వెల్లడించబడుతుంది. మృతుని పోస్ట్ మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

వ్యవసాయ పొలం లో మృతి చెందిన శ్రీనివాసులు

# ఉపాధి హామీ,కూలీలకు సౌకర్యాలు,కరువు

ఉపాదిహామీ,కూలీలు,పనిచేస్తున్న ప్రాంతాల్లో,నీరు,నీడ,కరువు

పట్టించుకోని అధికారులు

ఇంటి నుంచి నీళ్లు తీసుకొని, పోవాల్సి వస్తుంది

పనికిరాని వారికీ ఎక్కువ చెల్లింపులు...పనిచేసిన కార్మికులకు తక్కువ చెల్లింపులు





అమడగూరు, ఏప్రిల్ 25( సీమకిరణం న్యూస్ ) : అమడగూరు మండలంలో ఉపాధి హామీ పథకం అమలులో తీవ్ర అవినీతి అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. గ్రామీణ పేదల ఉపాధి భద్రత కోసం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+బీ=జు+ూ)లో స్థానిక సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. జాబ్ కార్డు పొందేందుకు అధికారికంగా ఎటువంటి ఫీజులు లేకపోయినా, క్షేత్ర సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్ లు గ్రామీణ ప్రజల కొత్త జాబ్ కార్డు చేయాలంటే రూ.500 వరకు డిమాండ్ చేస్తున్నారని ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు చెబుతున్నారు. డబ్బులు ఇవ్వలేని వారి దరఖాస్తులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ, 45 రోజుల వరకు పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో నిజంగా ఉపాధి అవసరమైన పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా పనులు చేసిన కార్మికులకు సరైన వేతనాలు కూడా అందడం లేదని తెలుస్తోంది. రోజుకు రూ.200 కంటే తక్కువ మాత్రమే చెల్లిస్తూ, అధికారిక రికార్డుల్లో మాత్రం ఒక్కో వ్యక్తికి రూ.2150 కు పైగా బిల్లులు చూపుతున్నారని సమాచారం. ఈ విధంగా కార్మికుల కష్టానికి తక్కువ చెల్లించి, మిగతా మొత్తాన్ని అక్రమంగా మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యత్యాసం ద్వారా పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరుగుతోందని స్థానికులు అంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని కూలీలు,గ్రామస్థులు చెబుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు వారానికి ఒక్కొక్క కూలీ దగ్గర నుండి రూ.150 నుండి రూ.200 వరకు పనిచేసిన వారంలో చివరి రోజు శనివారం నాడే మేట్ల ద్వారా ఫీల్డ్ అసిస్టెంట్ లు వసూళ్లు చేస్తున్నారు. అలా డబ్బులు ఇచ్చిన కూలీలకు వారానికి రూ.1500 నుండి రూ2145 వరకు బిల్లులు చెల్లింపులు జరిగాయి. డబ్బులు ఇవ్వని కూలీలకు వారానికి రూ.1100 నుండి రూ.1300 వరకు చెల్లింపులు జరిగినట్లు కూలీలు ఆరోపిస్తున్నారు. అమడగూరు మండలంలో అన్ని పంచాయితీలలో ఎక్కువగా అవినీతి జరిగినట్లు కూలీలు ఆరోస్తున్నారు. ఇలా,డబ్బులు ఇస్తేనే పని జరుగుతుంది" అని సిబ్బంది బహిరంగంగానే చెబుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పథకం లక్ష్యం పూర్తిగా దెబ్బతింటోందని అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో కేవలం ఫీల్డ్ అసిస్టెంట్లు మాత్రమే కాకుండా టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఈసీలు (జుజలు), ఏపీఓలు (ూూాలు) తదితరులందరికీ వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పథకం అమలులో పర్యవేక్షణ బాధ్యత ఉన్న అధికారులే ఈ అక్రమాలకు సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇంతటి స్థాయిలో అవినీతి జరుగుతున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు స్పందించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సరైన విచారణ జరగలేదని బాధితులు చెబుతున్నారు. దీంతో గ్రామీణ పేదలు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు. పథకం ప్రకారం ప్రతి అర్హ కుటుంబానికి సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించాల్సి ఉండగా, అక్రమాల కారణంగా చాలామంది లబ్ధిదారులు పనులు పొందలేకపోతున్నారు. అందిన పనులకు సరైన వేతనాలు కూడా అందకపోవడంతో జీవనోపాధి కష్టమవుతోందని కార్మికులు అంటున్నారు. డబ్బులు ఇచ్చిన కూలీలకు 100 రోజులు పనులు కల్పించి డబ్బులు ఇవ్వని వారికీ ఏడాదికి 50రోజులు కూడా పనులు కల్పించలేదని కూలీలు వాతున్నారు. ముక్యంగా అమడగూరు పంచాయితీలో అన్ని,గ్రామాలలో 100 రోజులు పనులు కల్పించి మిగిలిన గ్రామాలలో వంద రోజులు పని కల్పించలేదని కూలీలు వాపోతున్నారు. సామాజిక కార్యకర్తలు కూడా ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని, ఇలాంటి అవినీతి వల్ల ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొంటున్నారు. వెంటనే ప్రత్యేక దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే విజిలెన్స్ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాల్సిన పథకం అవినీతికి కేంద్రబిందువుగా మారడం ఆందోళనకరమని,తక్షణమే చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# కల్లుకుంట గ్రామంలో తాగునీరు లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలు



పెద్దకడబూరు ఏప్రిల్ 25 (సీమకిరణం న్యూస్ ప్రతినిధి) : మండల పరిధిలోని, కల్లుకుంట గ్రామంలో తాగడానికి మంచినీళ్లు దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, ఈ సమస్యను ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అలాగే అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అనంతరం సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ తిక్కన్న మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనప్పటి నుంచి తాగునీటి కష్టాలు తీరలేదని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మంచినీళ్లు మాకు వెంటనే అందించాలని, గ్రామంలో తాగడానికి మంచినీళ్లు దొరక్క ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వేసవికాలం ప్రారంభమైనప్పటి నుంచి తాగునీటి కష్టాలు తీరలేదని బురద నీళ్లు తాగలేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీళ్ల గత 20 రోజులు అయినా నీరు దొరకడం లేదు అని గ్రామంలో పలు కాలనీ వాసులు మహిళలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి, మాత్రం తాగడానికి నీళ్లు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలుపుతున్న, అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మాది ఏమి దౌర్భాగ్యం అని గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. కొన్నిచోట్ల గ్రామంలో చేతి బోరింగ్ ఉన్నా సరిపడ నీళ్లు రావడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరారు. అధికారులు స్పందించకపోతే ఎంపీడీవో కార్యాలయానికి ముట్టడించి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం చేపటాల్సి వస్తుందని, హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ తిక్కన్న, రైతు సంఘం మండల కార్యదర్శి హనుమంతు, శాఖ కార్యదర్శి టిప్పు సుల్తాన్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి బసన్న, నూతన కమిటీ సభ్యులు బుల్లి వెంకటేష్, టి. రవి, సి.తమన్న, బీసీ రామాంజనేయులు, నాగేంద్ర, భీమేష్, గజ్జి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

